10 YEAR ANNIVERSARY 2014 - 2024
పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## రాష్ట్ర స్థాయి బంగారు పథకం సాధించిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,అక్టోబర్ 07:**డిస్కస్ త్రోలో బంగారు పథకం సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్ది వంతల సింహాచలంను జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అభినందించారు.ఇటీవల రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో డిస్కస్ త్రో విభాగంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్ది మొదటి స్థానం,షార్ట్ పుట్ లో మూడవ స్థానం సాధించి బంగారు,రజత పథకాలను పొంది జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస రావు, కోచ్ జి. మన్మధరావు తో కలసి జిల్లా కలెక్టర్ ను కలసిన విద్యార్ధిని రెండు అథ్లెటిక్ పోటీలలో గెలుపొందినందుకు కలెక్టర్ అభినందిస్తూ, జాతీయ స్థాయిలో కూడా మంచి నైపుణ్యం ప్రదర్శించి మొదటి స్థానం సాధించాలని దీవించారు.ఈ నెల17 నుండి 19 వరకు గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న సౌత్ జోన్ నేషనల్ మీట్ లో సింహాచలం పాల్గొననున్నారు.స్థానిక పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపిసి మొదటి సంవత్సరం చదువుతున్న సింహాచలం స్వగ్రామం ముంచంగిపుట్టు మండలం వలజంగి.




## బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు

**జాయింట్ కలెక్టర్, ఐ.సీ.డీ.ఎస్.పీడీ,తో కలిసి గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**

**స్టాప్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, అక్టోబర్ 07 :** ఎట్టి పరిస్థితుల్లోనూ బాల్య వివాహాలను ఎవరూ ప్రోత్సహించవద్దని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హితవుపలికారు. బాల్య వివాహాల చట్టం -2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు ఆడ పిల్లలకు, 21 సంవత్సరాల లోపు మగ పిల్లలకు వివాహం చేయడం చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా, హాజరైనా నిందితులే అవుతారని హెచ్చరించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన పి.జి.ఆర్.ఎస్.లో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఐసీడీఎస్ పీడీ జయదేవిలతో కలిసి బాల్య వివాహాలపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ సందరరేగా మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల ఎన్నో నష్టాలు ఉన్నాయని.వాటిని ఎవరూ ప్రోత్సహహించవద్దని హితవు పలికారు. ఎవరై నా తప్పు చేసినట్లు తేలితే రెండేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని, నాన్ బెయిల్ బుల్ కేసు పెడతారని చెప్పారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఐసీడీఎస్ పిడీ జయదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యోగాతో లక్ష్య సాధన





**జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**స్టాప్ రిపోర్టర్,పాడేరు,అక్టోబర్ ,07:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన విద్యార్థులు శక్తివంతులు,చురుకైన వారని, వారికి క్రీడా సంబంధిత అంశాలలో ఆశక్తి ఎక్కువగా ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలక్టరేట్ మినీ కానారేన్స్ హాలులో గిరిజిన సంక్షేమ శాఖ,యోగా మాస్టర్ ట్రైనీలతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ,యోగ సాధనతో విద్యార్థులు వారి వారి లక్ష్యాలను సాధించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న శక్తిని బయటకి తీయాలని,వారిలో ఆశక్తిని గుర్తించి అందుకు అనుగుణంగా వారికి తరీాదు ఇవ్వడం ద్వారా వారిని క్రమశిక్షణ గల మంచి పౌరులుగా తీర్చవచ్చని అభిప్రాయపడ్డ కలెక్టర్ యోగ సాధనను పైలట్ ప్రాజెక్ట్ గా పాడేరు,హుకుంపేట, జి.మాడుగుల మండలాలలో గల అన్ని పాఠశాలలలో అమలు చేయాలని సూచించారు.యోగ సాధనకు ఎటువంటి పరికరాలు,భారీ స్థలం, అవసరం లేదని,ఖర్చు కూడా కానేరాదని, ఒక దుప్పటి లాంటి వస్త్రం సరిపోతుందని తెలిపారు. యోగ సాధనతో పాటు సూర్య నమస్కారాలు నేర్పించాలని, తద్వారా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా బలోపేతం కావడమే కాకుండా వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకుంటారని కలెక్టర్ వివరించారు.యోగాలో భాగంగా వారికి సూార్తిదాయక కథనాలు అందించాలన్నారు. యోగ సాధనతో 40 రోజులల్లోనే విద్యార్థులలో మార్పులు చూడగలమని చెప్పారు. 40 రోజుల తరువాత సర్వే నిర్వహించి దాని ప్రయోజనాలను గుర్తించి మిగిలిన అన్ని మండలాలలో ప్రవేశ పెట్టడానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేసారు. మాస్టర్ ట్రైనీలు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్వంత కార్యక్రమంలా భావించి యోగ సాధన, సూర్య నమస్కారాలు నేర్పించాలని హితవు పలికారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు ఎల్. రజని, పలువురు పిఇటి లు, యోగ మాస్టర్ ట్రైనీలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వినతులకు సంతృప్తికర స్థాయిలో పరిష్కారం చూపండి





**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**వివిధ సమస్యలపై 208 వినతులు సమర్పించిన ప్రజలు**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, అక్టోబర్ 07 :**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్. ఎస్)గా వచ్చే ప్రజా వినతులకు సంత ృప్తికర స్థాయిలో పరిష్కారం చూపాలని, అవసరమైతే ప్రజలతో నేరుగా మాట్లాడాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కేసులు రీ-ఓపెన్ కావడానికి వీలులేదని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై నిరీ?త గడువులో ఆడిట్ నిర్వహించుకోవాలని, సమీక్షించుకుని త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం నిర్వహించిన పి.జి.ఆర్.ఎస్.లో పాల్గొన్న ఆయన వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. కోర్టు కేసులు, పి.జి.ఆర్.ఎస్., ఇంటర్ డిపార్ట్మెంటల్ అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు.ఈ సందరరేగా మాట్లాడుతూ చివరి నిమిషంలో కాకుండా ముందు నుంచే ప్రజా ఫిర్యాదులపై స్పందించాలని, అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మండల స్థాయి అధికారులు గ్రీవెన్స్ డే నాడు తప్పకుండా కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని, ప్రజల నుంచి వినతులు స్వీకరించి మండల స్థాయిలోనే పరిష్కరించాలని ఆదేశించారు. సి.ఎం.ఓ.లో నమోదు అయ్యే ఫిర్యాదులపై కూడా నిరీ?త కాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ శాఖల పరిధిలో నమోదైన కేసుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, త్వరితగతిన స్పందించాలని చెప్పారు. పెండింగ్ అంశాలపై అక్టోబర్ 31లోగా కౌంటర్ ఫైల్స్ దాఖలు చేసి నివేదిక అందించాలని, ఈ - ఆఫీసు విధానం ఫాలో అవ్వాలని సూచించారు. ఇంటర్ డిపార్ట్మెంటల్ ఇష్యూస్పై మాట్లాడిన కలెక్టర్ సమస్యలుంటే పరిష్కరించుకోవాలని.. పరస్పరం సహకారం అందించుకొని ముందుకు సాగాలని హితవు పలికారు.వివిధ అంశాలపై 208 ఫిర్యాదులు సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.)లో ప్రజలు వివిధ సమస్యలపై 208 వినతులు సమర్పించారు. వాటిలో 91 రెవెన్యూవి ఉండగా, జీవీఎంసీకి చెందినవి 73, పోలీస్ విభాగానికి సంబంధించి నవి 15, ఇతర శాఖలకు చెందినవి 29 ఉన్నాయి.జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తో పాటు, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, విశాఖపట్నం ఆర్డీవో పి. శ్రీలేఖ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## భీమిలీ ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన కె. సంగీత్ మధుర్

**భీమిలి, పెన్ పవర్, అక్టోబర్ 07 :**భీమిలీ రెవిన్యూ డివిజనల్ అధికారిగా కె.సంగీత్ మధుర్ సోమవారం ఉదయం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ను సాయంత్రం తన ఛాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుఛరే అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా ట్రైనీ డిప్యూటీ కాలెక్టర్ గా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా జిల్లాకు వచ్చారు. ఆర్డీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆర్డీఓ కే సంగీత్ మధుర్ కి శు భాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళ్యాణ్ కలసిన స్టీల్ ప్లాంట్ ఎన్డీయే కూటమి యూనియన్ నాయకులు

**గాజువాక : పెన్ పవర్, అక్టోబర్ 07:** స్టీల్ ప్లాంట్ ఎన్డీయే కూటమి యూనియన్ నాయకులు ఆంధ్రరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. స్టీల్ ప్లాంట్ ఎదుర్కొంటున్న సమస్యలపై మరియు కార్మికులు పడుతున్న సమస్యలు వివరించారు . స్టీల్ ప్లాంట్ కు గతంలో ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ఎన్డీయే ప్రభుత్వం కాపాడింది అని ఇప్పుడు కూడా ఎన్డీయే ప్రభుత్వం కాపాడాలి అని ఉక్కు నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలి అని విశాఖ ఉక్కును సెయిల్ లో మెర్జ్ చేయాలి అని కోరారు .ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించి కేంద్రం దృష్టికి,ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గడసల అప్పారావు గంధం వెంకట్రావు స్టీల్ ప్లాంట్ ఎన్డీయే యూనియన్ కొమ్మినేని శ్రీనువాసు నమ్మి సింహాద్రి ,పిఎన్ఆర్ లక్ష్మణరావు, శ్రీనువాస్ ,రాజు ,అట్టా అప్పారావు, మజ్జి శ్రీను ,కాండ్రేగుల శ్రీనువాసు, నాయుడు ,బలిరెడ్డి శ్రీనువాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## పల్లా శ్రీనివాస్ కు ఆత్మీయ సత్కారం

● సింహాద్రి నాథుడి జ్ఞాపిక బహుకరణ.



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం అక్టోబర్ 7. :** ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల ఆరాధ్య దైవం భక్తకోటి ఇలవేల్పు సింహాచలం శ్రీ వరహా లక్ష్మీ న ృసింహ స్వామి అత్యంత మహిమాన్వితులని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక శాసనస భ్యులు పల్లా శ్రీనివాస రావు అన్నారు. సోమ వారము సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు పల్లా శ్రీనివాస్ ను ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలుసుకుని ఘనంగా సత్కరించారు. ఈ సందరరేగా సింహాద్రినాథు డు జ్ఞాపిక ప్రసాదాలను శ్రీనుబాబు పల్లాకు అందజేశారు. దేశంలోనే రెండు అవతారాల కలయిక సింహాచలం శ్రీ వరహాలక్ష్మీ న ృసింహ స్వామి ప్రత్యేకత అని అంతటి మహిమ గల స్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలు అందరి పైన ఉండాలని పల్లా శ్రీనివాస్ ఆకాంక్షించారు. అనంతరం జర్నలిస్టుల పెండింగ్ సమస్యలపై శ్రీను బాబు ఆయన వద్ద ప్రస్తావించారు. అందు కు పల్లా శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వ ర్యంలో అన్ని సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని చెప్పినట్లు గంట్ల శ్రీనుబాబు ఈ సందర్భంగా తెలిపారు.

## వైభవంగా చండి మాత అవతారం లో అమ్మవారిని ఊరేగింపు.

శరన్నవరాత్రులలో ఐదవ రోజు అవతారం లో భక్తులు పూజలు.



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 7:** దసరా శరన్నవాత్రులు ఉత్సవాలు పురస్కరించుకొని కొయ్యూరు లో అత్యంత వైభవంగా దుర్గాదేవి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఆలయం లో జరిపే కార్యక్రమాల్లో భాగంగా ఐదవ రోజు చండి మాత అవతారం సందర్భంగా కొయ్యూరు లో ఆలయ ధర్మకర్త ఎంవివి ప్రసాద్, ప్రధాన నిర్వాహకులు అనిశెట్టి చిరంజీవి ల ఆధ్వర్యంలో భారీ అభిషేక, సారె ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, దర్శన సౌకర్యం కల్పించి కనక దుర్గా అమ్మవారిని పురవీధుల్లో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమం లో అనిశెట్టి చిరంజీవి, మేడబోయిన చిన్న, మాకాడ బాలరాజు, ప్రభుదాస్, రాజశేఖర్, నాగేశ్వరావు, రాజేష్ గ్రామ మహిళలు, భవానీ భక్తులు పలు గ్రామాల ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు రాజేంద్రపాలెం చింతలపూడి లలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.

● మండల వ్యవసాయధికారిణి ఉమాదేవి.



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 7:** మండలం లోని వ్యవసాయ పంటలు సస్యరక్షణ కై రాజేంద్రపాలెం, చింతలపూడి పంచాయతీల రైతుసేవ కేంద్రాలలో ప్రత్యేక పొలం బడి కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వ్యవసాయాదికారిణి ఉమాదేవి ఒక ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు ఉదయం రాజేంద్రపాలెం, మధ్యాహ్నం చింతలపూడి పంచాయతీ ల్లో ఆయా రైతులతో పంటలపై అవగాహనా మరియు పలు సూచనలు, సలహాలు అందించనున్నట్టు ఆమె తెలిపారు. పలు ప్రాంతాల్లో రైతు పండించే వరి, ఇతర వాణిజ్య పంటలను పరిశీలించి తగు సస్య రక్షణ ఎరువులు వినియోగం, చీడ పీడలపై తెలియజేయనున్నట్టు ఏ ఓ ఉమాదేవి ఈ ప్రకటన లో పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక ప్రోగ్రాం గా నిర్వహించే ఈ పొలం బడి కార్యక్రమం లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు హాజరు కావాల్సిందిగా ఏ ఓ తెలియజేసారు.

### హరే కృష్ణ మూవ్ మెంట్ టచ్ స్టోన్ చారిటీస్ వారి సౌజన్యంతో

## సుభోజన నూతన భోజన వసతి ప్రారంభం



● దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,అక్టోబర్ 07 :** కే.జీ.హెచ్.లో హరే క ృష మూవ్ మెంట్ టచ్ స్టోన్ చారిటీస్ వారి సౌజన్యంతో భోజనం నూతన భోజనం సౌకర్యం కౌంటర్ ను దక్షిణ నియోజకవ ర్గ శాసనసభ్యులు ప్రారంభించారు. ఈ సంద రరేగా కేజీహెచ్ విచ్చేసిన శాసనస భ్యులు వంశీక ృష శ్రీనివాస్ కి సూపర్డెంట్ డాక్టర్ శివానంద, హరే క ృష మూవ్మెంట్ పెద్దలు సాద రంగా స్వాగతం పలికారు. రోగుల సౌకర్యార్థం హరే క ృష మూమెంట్ వారు ఇలాంటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం శుభ పరిణామం అని అన్నారు. కేజీహెచ్ లో నూతన భవనాల తో పాటు మరిన్ని సేవలు అందించుటకు స్థానిక శాసనసభ్యులు గా క ృషి చేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గారి సూచన మేరకు శ్రీ వెంకటపతి రాజు గారు 10 వేల రూపాయల చెక్ ను వంశీక ృష గారి చేస్తులమీదుగా నిర్వాహకులను అందజేశారు. కార్యక్రమంలో కేజీహెచ్ సూపర్ఇండెంట్ డాక్టర్ శివానంద, ప్రిన్సిపాల్ రాజు, పెద్దలు దాస్ , స్థానిక కార్పొరేటర్ అప్పల రత్నం, కూటమి నేతలు శివ ప్రసాద్ రెడ్డి, యజ్ఞశ్రీ, సిఎం రమణ, గాయత్రి,జోగి రాజు, హరే క ృష మూవ్మెంట్ పెద్దలు, కేజీహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విమ్స్ లో అత్యాధునిక వైద్య సేవలు



- స్ట్రోక్ యూనిట్ ద్వారా రూ.55 వేల విలువగల ఇంజక్షన్ ఉచితంగా
- మూడు నెలల్లో ఉచిత 1016 ఎండోస్కోపీలు
- రాష్ట్రంలో ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీ శస్త్ర చికిత్సలు చేస్తున్న తొలి ప్రభుత్వ ఆసుపత్రి
- విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 7:** విశాఖ ఆరిలోవ ప్రాంతానికి చెందిన జగన్నాధ రావు (70) బ్రెయిన్ స్ట్రోక్ గురికావడంతో ఒక్కసారిగా పక్షవాతం తో కుప్పకూలిపోయాడు.. నిరుపేద కుటుంబానికి చెందినటువంటి జగన్నాధరావును నేరుగా విమ్స్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తీసుకొని వచ్చారు.. న్యూరో మెడిసిన్ వైద్యులు ఆ రోగిని పరీక్షించి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి బ్రెయిన్ స్ట్రోక్ కు గురైనట్లు గుర్తించారు దీనితో ఆయన కోలుకోవడానికి 55 వేల రూపాయలు విలువిచేసిన ఇంజక్షన్ అందించి ఆరోగ్యం కుదుటపడేలా చేశారు.. దీంతో వారం రోజుల్లోనే పూర్తిగా కోల్కొని డిశ్చార్జ్ ఇంటికి వెళ్లారు.. ఇలా అనేక అత్యాధునిక వైద్య సేవలకు విమ్స్ ఆసుపత్రి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుంది.. విమ్స్ ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న అత్యాధునిక వైద్య సేవల వివరాలను సోమవారం విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు మీడియాకు వివరించారు.

**మూడు గంటల గోల్డెన్ అవర్**

బ్రెయిన్ స్ట్రోక్ గురై కుప్పకూలిపోయిన వారికి గోల్డెన్ అవర్ గా మూడు గంటల సమయం ఉంటుందన్నారు.. ఆ సమయం లోపల రోగ్ కి సిటీ స్కాన్ నిర్వహించి ఇంజక్షన్ చేయటం వలన ప్రాణాపాయం నుంచి కోల్కొని ఆరోగ్యవంతులు కావచ్చు అన్నారు.. వేల రూపాయల ఖర్చుతో కూడుకున్నటువంటి ఈ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయన్నారు..

**మూడు నెలలలో 1016 ఎండోస్కోపీలు**

ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రిలో మూడు వేల నుంచి 30 వేల వరకు ఉండే ఎండోస్కోపీలు..కొలమస్కోపి.. ఈ ఆర్ సి పి.. ఎండో అల్ట్రా సోనోగ్రఫీ.. విమ్స్ ఆసుపత్రి నందు ఉచితంగా రోగులకు చేయటం జరుగుతుందన్నారు. గడిచిన ఆరు నెలల్లో 1016 ఎండోస్కోపీలను ఉచితంగా నిర్వహించడంజరిగిందన్నారు.

**విమ్స్ లో ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీలు**

రాష్ట్రంలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో లేని విధంగా ఎండోస్కోపిక్ ద్వారా న్యూరో సర్జరీ శాస్త్ర చికిత్సలను విమ్స్ ఆస్పత్రిలో నిర్వహించటం జరుగుతుందన్నారు.. లాప్రోస్కోపీ ద్వారా సర్జరీలు చేయటం వలన సర్జరీ కోత కుట్లు లేకుండా లాప్రోస్కోపిక్.. యు బి ఈ టెక్నిక్ ఎండోస్కోపిక్ డిసెక్టమి, పిట్యూటరీ సర్జరీలు, రోబోటిక్ సర్జరీలను చేయటం జరుగుతుందన్నారు. ఇటువంటి శాస్త్ర చికిత్సల చేయటం రాష్ట్రంలో మొదటి ప్రభుత్వ ఆసుపత్రిగా విమ్స్ గుర్తింపు పొందింది అన్నారు..

సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ లో అత్యాధునిక సేవలు సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో క్లిష్టమైన సర్జరీలను అనగా లాప్రోస్కోపీ ద్వారా లివర్ అండ్ బిలియారీ ట్రాక్ట సర్జరీలు, స్ప్లినోరీనల్ షంట్, లాప్ స్ప్లినెక్టమి, గాస్ట్రెక్టమి ఏసోఫేజెక్టమి, డిస్టల్ పాంక్రియటెక్టమి, లాప్ కొలొరెక్టల్ ఆపరేషన్.. డయాఫ్రగ్మటిక్ హెర్నియాస్ వంటి శాస్త్ర చికిత్సలు చేయటం జరుగుతుందన్నారు.. ఈ వైద్య సేవలను ఉత్తరాంధ్ర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు..




## కూటమి ప్రభుత్వం మద్యం పాలసీ వల్ల పేద బతుకులు చితికి పోతాయి:-

వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్టి విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ :-



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 7:** నూతన మద్యం పాలసీ విధానం బడా బాబుల జీవితాలకు మెరుగు చేస్తుంది మధ్యతరగతి కుటుంబీకులను రోడ్లపాలు చేస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్ టి విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ తీవ్రంగా విమర్శించారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ అతి తక్కువ ధరలో మద్యం అందుబాటులోకి తీసుకొస్తున్నామని ప్రభుత్వం ప్రకటించడం ప్రజలకు చాలా ఇబ్బందికరమని మధ్యతరగతి కుటుంబీకులు పేద కుటుంబీకులు అధికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ విధానం సరి కాదని కుటుంబంలో ఉన్న మహిళలకు చాలా ఇబ్బంది ఏర్పడుతుందని అనేక కుటుంబాలు అప్పుల పాలయి రోడ్ల ఫాలో అవుతారని క్రైమ్ రేటు పెరిగిపోతుందని ఆయన అన్నారు వైయస్సార్ ప్రభుత్వంలో మద్యం రేట్లు పెంచడానికి కారణాలు ఆయన వివరిస్తూ కొద్దిమంది మధ్యాహ్నం సేవించడం వలన కొంతలో కొంత అయినా కుటుంబాల కదలికలు కట్టడి అవుతాయని ప్రభుత్వానికి ఆదాయం రాకున్నా ప్రజల స్థితిగతులు కొంతైనా మెరుగుపడుతుందని దానికి తోడు మద్యం షాపుల్లో ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం కల్పించామని గత ఐదు సంవత్సరాలు చక్కటి విధానం ద్వారా మద్యం పాలసీ నడిచిందని ఆయన వివరించారు. ఇప్పుడు ప్రభుత్వానికి తొత్తులైన బడా కాంట్రాక్టర్లు చేతుల్లోకి మద్యం పాలసీ ఎలటం వలన ఊరు ఊరు వాడ వాడ మద్యం ఏరులై పారే విధంగా ఈ ప్రభుత్వం చేస్తుందని మద్యం రేట్లు తగ్గించడం వలన కుటుంబ ఆదాయాలు కూడా కుంటుపడి అధికమత్యం సేవించే పురుషులు ఎక్కువ అవుతారని కుదర అనేక కుటుంబాలు చిన్నాభిన్నమవుతాయని లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతింటుందని ఆయన వివరించారు ఎలక్షన్లో ప్రకటించిన పథకాలు ప్రజలకు ఇవ్వకుండా ప్రజలను ప్రభావితం చేసే ఇటువంటి తప్పుడు పనులు మానుకోవాలని ఆయన అన్నారు ఈ మద్యం పాలసీ విధానం వలన ఇప్పటివరకు మద్యం షాపుల్లో మేలుపొందిన వేలాదిమంది నిరుద్యోగ యువత రోడ్డున పడాల్సి ఉంటుందని ఇది సరైన పద్ధతి కాదని వారికి ప్రత్యన్నయ మార్గం చూపించాలని. ఆయన డిమాండ్ చేశారు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు పాలనా దక్షితుడే కాకుండా ఉపాధి మార్గాలు చూపించే క్రియేటర్ గా కూడా చెప్పుకోవచ్చని ఇంతకాలం ఆంధ్రప్రదేశ్ ని ఎంతోమంది ముఖ్యమంత్రి పరిపాలించారు కానీ లక్షలాది మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు ముఖ్యంగా ఎక్కువ పేదవారికి చెందే పథకాలు ఇచ్చిన వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి గారిని చెప్పుకోవచ్చని ఆయన అన్నారు అందులోని భాగమే నూతన పాలసీ విధానం ఆరోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందని ప్రభుత్వానికి ఆదాయంతో పాటు నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం చూపించిందని ఇప్పుడు ఈ ప్రభుత్వం చేస్తున్నది ఏమిటని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని త్వరలోనే నిరుద్యోగ యువత తిరుగుబాటు చేస్తుందని ఆయన హెచ్చరించారు ఈ నూతన పాలసీ విధానం ఎంతైనా మార్చవలసి ఉందని ఆయన తన అభిప్రాయాన్ని తెలియజేశారు

# అన్నా క్యాంటీన్ ఆకస్మిక తనిఖీ





**భీమిలి, పెన్ పవర్, అక్టోబర్ 07 :** భీమిలి అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఎంతమందికి టోకెన్లు ఇస్తున్నారు, భోజనం నాణ్యత ఎలా ఉంది, ఏమైనా లోపాలున్నాయా వంటి వివరాలను నిర్వాహక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అందరితో పాటు కలిసి భోజనం చేశారు. భోజనం రుచి ఉందని, పరిసరాల పరిశుభ్రత కూడా బాగుందని ఈ సందరరేగా గంటా పేర్కొన్నారు. భోజనం కోసం వచ్చిన వాళ్ళతో కొంత సేపు ముచ్చటించారు. అన్నా క్యాంటీన్ లో వడ్డిస్తున్న భోజనం పట్ల వారందరూ సంత ృప్తి వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ లలో భోజనానికి ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేదవాడికి రూ.5 కే కడుపు నిండా మంచి భోజనం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వారందరూ ప్రశంసించారు.

## గొర్రెగుమ్మి గ్రామానికి రోడ్డుకు శంకుస్థాపన



**అనంతగిరి పెన్ పవర్ అక్టోబర్ 7 :** వాలసి పంచాయతీ గొర్రెగుమ్మి గ్రామానికి ఎన్నో ఏళ్లుగా వీక్షించిన ఫలితం కూటమి ప్రభుత్వం ద్వారా రోడ్డు శంకుస్థాపన జరిగిందనీ స్థానిక గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సెంబి, సన్యాసిరావు, స్థానిక ఎంపీపీ నీలవేణి జడ్పిటిసి గంగరాజు
మాజీ సర్పంచ్లు గురుమూర్తి, ధర్మన్న,టీడీపీ పార్టీ అధ్యక్షులు బుజ్జి బాబు టీడీపీ పార్లమెంట్ కార్యదర్శి సుందర్ రావు మాజీ ఎంపిటీసీ నూకరాజు కూటమి నాయకులు నాగేష్ వెంకటరావు బీజేపీ నాయకుడు రామక ృష వార్డ్ మెంబర్ లచ్చన సచివాలయ సిబ్బంది పి.ర్ జేయి , ఎన్.ఆర్.జి.ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ రవీంద్ర, గోపాల్ గ్రామస్థులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సచివాలయం కార్యదర్శులను సన్మానం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీలో సచివాలయాలలో సచివాలయం కార్యదర్శులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సోమేశ్ కుమార్, కంకిపాటి సూర్య ప్రకాష్ లను పంచాయితీలోని పారికాలు గ్రామానికి చెందిన రామ్మూర్తి, చందు, అర్జున్ పుష్పగుచ్చాలు అందించి, దుషాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పంచాయతీలో పలు సమస్యల పరిష్కారానికి క ృషి చేశారని, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువటానికి బదిలీపై వెళ్తున్న కార్యదర్శులు విశేషంగా క ృషి చేశారని, వారి సేవలను పంచాయతీ ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యూ చీడిపాలెం లో కూటమి ఆత్మీయ సమావేశం.



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 7:** ప్రజలు మెచ్చిన పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వంలోనే అన్ని విధాలుగా సంక్షేమం, అభివ ృద్ధి సాధ్యం అవుతుందని టీడీపీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కొలిసింగి సత్యనారాయణ అన్నారు. కొయ్యూరు మండలం అతి మారుమూల నున్న యూ. చీడిపాలెం లో సోమవారం టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో కూటమి పాలన వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా టీడీపీ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో పలు గ్రామాల ప్రజలు హాజరై ఆయా గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని, రోడ్లు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు ఏర్పాటు చేయాలని భూమి పట్టాలు కల్పించాలని వినతి పత్రాలు అందించారు. కార్యక్రమం లో టీడీపీ నాయకులు రామూర్తి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోల్ మోడల్ గా భీమిలి



- ప్రజా పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యేగంటా
- తరలి వచ్చిన ఫిర్యాదిదారులు





**భీమిలి, పెన్ పవర్ అక్టోబర్ 7 :** గ్రీవెన్స్ పరిష్కారంలో భీమిలి నియోజకవర్గాన్ని రాష్ట్రానికే రోల్ మోడల్ గా నిలబెడతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ఆయన స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను, వినతి పత్రాలను స్వీకరించారు. ప్రతి వారం నియోజకవర్గంలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలు, భీమిలి, మధురవాడ జీవీఎంసీ జోనల్ కార్యాలయాల్లో ముందుగా చెప్పకుండా ఎక్కడో ఒక చోట గ్రీవెన్స్ కు హాజరవుతానని తెలిపారు. నెల రోజుల తర్వాత ఆనందపురం గ్రీవెన్స్ లో పాల్గొంటానని, ప్రజలిచ్చిన వినతులపై తీసుకున్న చర్యల గురించి అధికారులే సభా ముఖంగా సమాధానం చెబుతారన్నారు. అన్ని ఫిర్యాదులు మండల స్థాయిలోనే పరిష్కారం కావని, ఎమ్మెల్యే, కలెక్టర్ స్థాయిలో జరగాల్సిన వాటికి తాము బాధ్యత తీసుకుంటామని వెల్లడించారు. అధికారులు న్యాయం వైపు నిలబడి సమస్యను పరిష్కరించాలని, రాజకీయాలను ఎన్నికలకే పరిమితం చేయాలన్నారు. ఎన్నికల్లో కూటమికి చరిత్ర ఎరుగని విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేలా ముందు కు వెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమా న్ని మొక్కుబడి తంతుగా నిర్వహిస్తే ఎప్పటికీ లక్ష్యాన్ని చేరుకోలేమని చెప్పారు. ఇక్కడకు వస్తే సమస్యలు పరిష్కారమవుతా యని భరోసా ఇచ్చేలా ఉండాలని చెప్పారు. అలా జరగాలంటే అధికారులు బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో పని చేయడం అనివార్యమన్నారు. కాలంతో పాటు రాజకీయాల్లో కూడా మార్పులు చోటు చేసుకున్నాయని, ఎమ్మెల్యే ఒకటి, రెండు రోజులు కనిపించకపోయినా ప్రజలు ప్రశ్నిస్తు న్నారని, గతంలో వారం, పదిరోజులు తిరిగితే గానీ అందని పెన్షన్లు ఇప్పుడు 1వ తేదీ నాటికి పెన్షనర్ల ఇళ్లకే చేరుతున్నాయను తెలిపారు. ఆనందపురం మండలంలోని అన్ సర్వే డ్ భూములకు మోక్షం కలిగించాలని, పి.హెచ్.సి. ని సి.హెచ్.సి.గా మార్పు చేయాలని, ఆనందపు రంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి.నాయుడు విజ్ఞప్తి చేశారు. పెద్దఎత్తున ప్రజలు వచ్చి వినతి పత్రాలు సమర్పించారు.
ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జానకి, ఎమ్మార్వో శ్యాం ప్రసాద్, ఎం.పి.పి. మజ్జి శారద ప్రియాంక, కూటమి నాయకులు పంచకర్ల సందీప్, కె.రామానాయుడు, గాడు వెంకటప్పడు తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలో ఫుట్ పాత్ ఆక్రమణలు





**మధురవాడ పెన్ పవర్ అక్టోబర్ 7 :** మధురవాడ జీవీఎంసీ జోన్ 2లో అడుగడుగునా ఫుట్ పాత్రలో ఆక్రమణకు గురై మధురవాడ ప్రాంతంలో నడకదారులకు నరకయాతన కలుగుతుంది. అడుగు సందు కనిపిస్తే బడ్డీలు, షాపులు పెట్టి దందాలు చేసుకుంటున్నా కొంతమంది దీనిపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొమ్మాది జంక్షన్ పరిసర ప్రాంతాల్లో ఫుట్ పాత్ లు ఆక్రమణ ఏదేచ్చగానే కొనసాగుతుంది. టౌన్ ప్లానింగ్ అధికారులు, చైన్ మాన్ ల సహకారంతోనే ఫుట్ పాతలపై వాణిజ్య సముదాయాలు వెలుస్తున్నాయి. మరి కొంతమంది రాజకీయ నాయకులు దొడ్డిదారిలో బడ్డీలు పెట్టించి లక్షల దోచేస్తున్నారు. సచివాలయం ప్లానింగ్ అధికారులు అనధికార నిర్మాణాలే నిలబడి నిర్మిస్తుంటే ఇక ఫుడ్ పాతుల ఆక్రమణ కాపాడేది ఎవరని ప్రజలు అంటున్నారు. ఇప్పటికే మధురవాడ, కొమ్మాది తదితర ప్రాంతాల్లో వాహనదారులతో, ట్రాఫిక్ ఇక్కట్లు ఫుట్ పాత్ లు సైతం కొట్టుమిట్టాడుతుంటే కనీస జాగా కూడా లేకుండా ఆక్రమణలు అరికట్టే వారే కరువయ్యారు కనీసం జోనల్ కమిషనర్ అయినా ఈ ఫుడ్ పాత్ర ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



## బదిలీపై వెళ్తున్న డిడివో సెక్రెటరీ బాలక ృషను సన్మానించిన కొత్తపాలెం గ్రామస్తులు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం లకవరపుపేట పంచాయతీ డి డి ఓ సెక్రెటరీగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న కిట్లంగి బాలక ృషను లకవరపుపేట పంచాయతీ కొత్తపాలెం గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామ మునసబు వంతల నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు భోజనాలు ఏర్పాటు చేసి అతిథులను పిలిచి బాలకృషకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా గ్రామస్తులు మాట్లాడుతూ డి డి ఓ సెక్రెటరీగా ఉండి గ్రామ సమస్యల పరిష్కారానికి సెక్రెటరీ బాలక ృష ఎనలేని క ృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొట్టడం రామారావు, మాజీ సర్పంచ్ కంకిపాటి విజయ కుమారి, ఉప సర్పంచ్ బురిడి గంగాధర్,గ్రామ పెద్దలు ఉర్ధోభూ, వార్డు సభ్యులు వంతల గణేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి మహిళ పై కులం పేరుతో దూషణ

- ఆదివాసీ మహిళను కులం పేరుతో దూషించిన విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్.




**అరకులోయ పెన్ పవర్ 7 :** అల్లూరి జిల్లా పాడేరు విద్యాశాఖ కార్యాలయంలో ఆదివాసీ మహిళ మొస్య సుజాత ను కులం పేరుతో దూషించి ఆగ్రహావేశాలతో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎడి,జూనియర్ అసిస్టెంట్లను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి పొద్దు బాలదేవ్,జిల్లా ఉపాధ్యక్షులు గత్తుం బుజ్జిబాబు,గురుమూర్తి,నానిబాబు డిమాండ్ చేశారు. అరకులోయ ఆదివాసీ గిరిజన సంఘం భవనంలో మంగళవారం స్థానిక విలేకరులతో జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల కోడ్ కారణంగా సస్పెన్షన్ కు గురైన ఉపాధ్యాయుడు తెలగంజి దేవదాస్ విషయమై జిల్లా కలెక్టర్,డిఈఓ సస్పెన్షన్ ఎత్తివేత ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ తన భర్త ఉపాధ్యాయుడు తెలగంజి దేవదాస్ సస్పెన్షన్ జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆదివాసీ మహిళా మొస్య సుజాత ప్రశ్నించిందని దీనిపై స్పందించిన జిల్లా విద్యా శాఖ ఏడి వినయ్ మోహన్, జూనియర్ అసిస్టెంట్లు వినీల్ వీరబాబు ఆగ్రహావేశాలతో ఆదివాసీ మహిళ మొస్య సుజాతకు కులం పేరుతో దూషించి అసభ్యకరమైన పదజాలంతో ఆఫీసు నుండి బయటకు నెట్టేశారని వెంటనే మొస్య సుజాత పాడేరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారన్నారు. ప్రాథమిక విచారణ చేసి జిల్లా విద్యాశాఖ అధికారులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆదివాసీ మహిళ పై ఇటువంటి సంఘటనలు జరగడం తీవ్ర అన్యాయమని భవిష్యత్లో ఇటువంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## టెంట్ల వీధి గ్రామంలో ఎన్టీఆర్ రూరల్ గృహాలకు సర్వే

గృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గే సూరిబాబు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస గ్రామపంచాయతీ పరిధిలో టెంట్ల వీధి గ్రామంలో ఎన్టీఆర్ రూరల్ గ ృహాలకు సంబంధించి గ ృహ నిర్మాణ శాఖ ఏఈ సెగ్గె సూరిబాబు ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఎన్టీఆర్ రూరల్ గ ృహాలకు సంబంధించి సర్వే గురువారంతో పూర్తి చేయడం జరుగుతుందని గ ృహ లబ్ధిదారులు సహకరించాలని ఈ సందరరేగా సూచించారు. పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ రూరల్ గ ృహాలకు జియో ట్యాగింగ్ నిర్వహించి ఆన్లైన్ చేసిన అనంతరం బిల్లులు మంజూరు చేసే అవకాశం ఉందని సూచించారు. కావున పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ లబ్ధిదారులు జియో ట్యాగింగ్ చేయించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చప్పగడ్డ ఆనంద్, కూటమి నాయకులు పంగ్ర నూకరాజు, గడుతూరి ఈశ్వరరావు,గడుతూరి రత్నకుమారి, గడుతూరి రమణబాబు, గడుతూరి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ..

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 33 ఫిర్యాదులు





**అనకాపల్లి, పెన్ పవర్, అక్టోబర్ 7 :** ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించ వలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్ ఆదేశాలు జారీ చేశారు. అనకాపల్లి, జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 33 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితరలి ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ మరియు అదనపు ఎస్పీలు నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ?ంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందరరేగా జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన్ రావులు పాల్గొన్నారు.

# పాపం పసిపాప,,ఓ కుక్క కథ !






● పాప ఇంటికి,,, కథ స్టేషన్ కి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం అక్టోబర్ 7:** అనగనగా భవాని శివ. అనే భార్యాభర్తలకు మొదటి సంతానంగా ఒక పాప పుట్టింది. రెండవసారి కూడా భవాని పాపకు జన్మనివ్వడంతో కుటుంబ పోషణ అంతంత మాత్రమే ఉండడం వల్ల ముందుగానే అనుకున్న ప్రకారం కశింకోట మండలం ఏఎస్ పేటకు చెందిన కొల్లా నాగ అప్పారావు దంపతులకు దత్తత ఇవ్వడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు.ఇవ్వడం జరిగింది.పోలీసులు చెప్పిన సారాంశం ప్రకారం పాప తండ్రి పుట్టిన పాపను ఎలా పెంచుకుందాం అని భార్యాకు చెప్పాడని కానీ అల్లుడు పరిస్థితి చూసిన అత్తా మామలు ముప్వల శ్రీను మంగ దంపతులు ఏడో తేదీ సోమవారం రెండు గంటల ప్రాంతంలో ఒక కథ నడిపించారు. కథ అలా ఉంచితే ఏడో తారీఖు రాత్రి రెండు గంటల 15 నిమిషాలకి విశాఖపట్నం సిటీ కంట్రోల్లో నుండి అరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో రామక ృషా?పురంలో ఒక ఇంటి నుండి దివాన్ కాట్ మీద పడుకున్నా 18 నెలల రోజుల పసిపాపను ఒక్క ఎత్తుకుపోయిందని ఇనార్మేషన్ రావడం జరిగింది. ఈ విషయమే స్పందించిన వెంటనే ద్వారక సబ్ డివిజన్ ఎసిపి ఎస్ రాంబాబు ఆదేశాలతో ఆరిలోవ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గోవింద్ రావు మరియు సబ్ ఇన్స్పెక్టర్ రామదాస్,క ృష? లు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకుని విచారణ చేపట్టారు. రామక ృషా?పురం శ్రీక ృష? పురం ప్రాంతాల్లో జల్లెడ పట్టిన అధికారులు జరిగింది వాస్తవం కాదని గ్రహించే అమ్మాయితల్లిదండ్రును విచారించి మూడు గంటలలో బిడ్డను తల్లిదండ్రులు చెంతకు చేర్చారు. జరిగినది విన్నది కట్టుకథ అని ప్రజలు విని ఆశ్చర్యానికి లోనయ్యారు. వాస్తవాలు తెలుసుకున్న ఎసిపి.సిపి తొ చర్చించి తల్లిదండ్రులకు పాపను అప్పగించారు. అరిలోవ పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహించిన అధికారులు పై విషయాలు వెల్లడించారు. ప్రభుత్వ యొక్క విలువైన సమయాన్ని,ప్రభుత్వ అధికారులు విధులను కాలాన్ని వ ృధా చేసిన వారిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం కొసమెరుపు.

## పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాల మేరకు..

● కార్పొరేటర్ బొమ్మిడి రమణ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**ఎన్ఏడి, పెన్ పవర్, అక్టోబర్ 7 :** జీవీఎంసీ 90వ వార్డులో మౌలిక వసతులకు వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ పెద్ద పీట వేశారు. బుచ్చిరాజుపాలెం మెయిన్ రోడ్ నుండి గవరవీధి రామాలయం వరకు ఉన్న బీటీ రోడ్డు (తారు రోడ్) గుంతలు పడి శిథిలావస్థకు చేరుకోవడంతో సమస్యను గౌరి సేవా సంఘం మరియు స్థానిక ప్రజలు సమస్యను వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ ద ృష్టికి తీసుకురాగా స్పందించి, పశ్చిమ నియోకవర్గం శాసనసభ్యులు గణబాబు ద ృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆదేశాల మేరకు రూ.19.50 లక్షల జీవీఎంసీ అభివ ృద్ధి నిధులు మంజూరు చేయించి, కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. అంతేకాకుండా స్థానిక నాయకులు సీసీ డ్రైన్ల సమస్యను బొమ్మిడి ద ృష్టికి తీసుకురాగ, సమస్య పరిష్కారానికి తన వంతు క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డ్ లోని లక్ష్మీ నగర్ ఎఫ్ బ్లాక్ నందు అమ్మవారి పాదాలు వద్ద గోడకూలి విద్యుత్ స్తంభం పై పడడంతో, విద్యుత్ స్తంభం ప్రమాదకారంగా మారడంతో సమస్యను విద్యుత్ అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగం ఏఈ వెంకట లక్ష్మీ, జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ ఇన్స్పెక్టర్ రామ క ృష?, సోమేశ్, విశాఖ జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, గౌరి సేవా సంఘం అధ్యక్షులు దొడ్డి జగన్, గౌరి సేవా సంఘం పూర్వపు అధ్యక్షులు శరగడం మహా లక్ష్మీ నాయుడు, మల్ల కనక రాజు, స్థానిక తెలుగుదేశం నాయకులు మారిశెట్టి ఈశ్వరరావు, వేగి వెంకటరావు, పొలమరశెట్టి కోటి, మల్ల వెంకట్ రావు, మారిశెట్టి లీలా ఈశ్వరరావు, యలమంచిలి కిషోర్, మల్ల సంతోష్, తనకాల రమణ, రాంబాబు, కె మధు, బొడ్డెటి శ్రీ రాములు, త్రివేణి, దాడి కానక రాజు, రాజు సన్నీ, మిశ్రా,తదితరులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## జోన్ 8 జోనల్ కమిషనర్ పబ్లిక్ గ్రీవెన్స్ కి 4 ఫిర్యాదులు





**వేపగుంట, పెన్ పవర్, అక్టోబర్ 7 :** జోన్ 8 ప్రజా సమస్యల పరిష్కార వేదికకు (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్కు) 4 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని జోనల్ కమిషనర్ కె హేమావతి ఆదేశాలతో పరిష్కరిస్తామని ఈఈ రత్నాకర్ తెలిపారు. గ్రీవెన్స్ ఫిర్యాదులు నిరీ?త సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 1, ఈఈకి 2, ఏ ఎమ్ హెచ్ ఓ 1 వచ్చాయి. జెడ్సి ఫిర్యదులు సంబంధిత అధికారులు ద ృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా క ృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ ఏవో నారాయణరావు, సూపర్డెంట్ శ్రీనివాస్ మూర్తి పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 7 :** దేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# విశాఖ శ్రీ శారదా పీఠంలో..





**లలితా త్రిపుర సుందరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 7 :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఐదవ రోజు విశాఖ శ్రీ శారద పీఠంలో అమ్మవారు లలితా త్రిపుర సుందరి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందరరేగా పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామివారు మరియు ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారు అమ్మవారికి విశేష హారతులు సమర్పించారు. ఆ తరువాత పీఠ ఆవరణంలోని ఉన్న సుబ్రమణ్య స్వామి, దాసాంజనేయ స్వామి, చంద్రమౌళీశ్వర స్వామి మరియు కాలభైరవ స్వాములకు కూడా ప్రత్యేక హారతులు, అభిషేకాలు నిర్వహించారు. పీఠ అధిష్టాన దేవత శ్రీ శారద స్వరూప రాజశ్యామలా అమ్మవారికి పీఠాధిపతుల వారి చేతుల మీదుగా విశేష అభిషేకాలు నిర్వహించారు.. అంతేకాక, శ్రీ చక్రానికి కూడా పూజలు మరియు అభిషేకాలు నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో భక్తులందరూ పాల్గొని పూజా కార్యక్రమాలను వీక్షించి పుణ్యఫలాలను పొందారు.

## నేత్రపర్వంగా సాగిన శ్రీ స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, అక్టోబర్ 7 :** శ్రీ వరాహ లక్ష్మిన ృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలంలో స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ వనపల కాసులమ్మ



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్7:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ వి చెరపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ ఎన్డీఏ కూటమి నాయకులు, వైసిపి నాయకులు గ్రామ పెద్దల సమక్షంలో సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ విడతలవారీగా అన్ని గ్రామాలకు సీసీ రోడ్ల నిర్మాణానికి క ృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు,వైసిపి నాయకులు వనపల రాజేష్, పోత్తూరు గంగరాజు,అరడ సత్తిబాబు,లోంజా గణపతి, నడిపి పడాల్,జనసేన పార్టీ నాయకులు రఘువంశీ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ఉద్యోగులపై లేనిపోని ఆరోపణలతో వేధించటం తగదు

**గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి గెమ్మెల మోహన్ రావు**

**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 7 :**-అల్లూరి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ వినయ్ మోహన్, ఉద్యోగులు వినీల్, వీరబాబులు గిరిజన ఉద్యోగులపై లేనిపోని ఆరోపణలు చేస్తూ వేధించడం తగదని గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి గెమ్మెల మోహన్ రావు అన్నారు. సోమవారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గిరిజన ఉద్యోగులపై జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని గిరిజనేతర అధికారులు వివిధ రకాల ఆరోపణలు చేయడం సరికాదని, ఈ విషయంపై సుజాత సాల్మన్ అనే మహిళ ఎట్టకేలకు మొదటిసారిగా వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం శుభ పరిణామం అన్నారు. ఈ కేసులో దోషులపై తగు విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న గిరిజనేతర ఉద్యోగులు గిరిజనులకు సేవ చేయాలనే ద ృక్పథంతోనే పని చేయాలని, కానీ గిరిజన ఉద్యోగులను ఇబ్బంది పెట్టే విధంగా గిరిజనేతర ఉద్యోగులు ఉంటే తమ ద ృక్పథాన్ని మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యువి గిరి, చింతపల్లి మండల అధ్యక్షులు బౌడు గంగరాజు, నాయకులు కుడుముల వెంకటరమణ, అచ్యుత్, కాకరి చంద్రావులు పాల్గొన్నారు.



# హమ్మయ్య... ఎట్టకేలకు పునః ప్రారంభమైన రోడ్డు పనులు

**బూదరాళ్ల పంచాయతీ పరిధి గిరిజనుల హర్షం**

**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ 7:** గత కొంతకాలంగా నిలిచిపోయిన మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయతీ గరిమండ- కన్నవరం రోడ్డు పనులు ఎట్టకేలకు సోమవారం పునః ప్రారంభం అవడంతో పంచాయతీ పరిధి పలు గ్రామాల గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీలోని గరిమండ నుండి వంతమర్రి మీదుగా కన్నవరం వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించి సుమారు రెండు సంవత్సరాల క్రితం పరులు ప్రారంభమైన విషయం తెలిసిందే. అయితే అనివార్య కారణాలతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేసారు. ఈ రోడ్డు పనులు పునః ప్రారంభించాలని సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు మెంబర్ సాగిన సంజీవ్, వంతమర్రి వైసిపి నేత, ఎంపీటీసీ వంతల కుమారి సోదరుడు నారాయణ పలుమార్లు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నపాలు చేసుకున్నారు. ఈ రోడ్డు పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఈ గ్రామాల గిరిజనులు రాకపోకలు సాగించడానికి ఎన్నో అవస్థలు పడేవారు. అయితే



ఎట్టకేలకు సోమవారం పనులు ప్రారంభం అవడం గిరిజనులకు సంతోషాన్ని కలిగిస్తోంది.

## వెలమర్తి కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన గాజువాక డీలర్స్ అసోసియేషన్



**విశాఖ పెన్ పవర్ అక్టోబర్ 7:** పెదగంట్యాడ పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ వెనుక నివాసం ఉంటున్న వెలమర్తి కుమార్ డీలర్ డిపో నెంబర్ 348 ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న గాజువాక డీలర్ అసోసియేషన్ సభ్యులు వెలమర్తి కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను వాదార్చి గాజువాక డీలర్ అసోసియేషన్ మీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటారని అసోసియేషన్ తరపు నుండి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన గాజువాక డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేసరపు సతీష్, సెక్రెటరీ గంట్యాడ అప్పలరాజు, కోశాధికారి మణి బాబు, చేతులు మీదుగా కుటుంబ సభ్యులకు అందించారు, ఈ కార్యక్రమంలో పొట్టు మూర్తి, గాజువాక డీలర్స్ గాజువాక డీలర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వైద్యం అందక చిన్నారి మృతి



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, అక్టోబర్ 7:** అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు పిహెచ్సిలో సకాలంలో వైద్యం అందక ఓ చిన్నారి మ ృతి చెందింది. అందుకు సంబంధించిన వివరాలను చిన్నారి బంధువులు తెలిపారు. అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలం దుప్పిలవాడ పంచాయతీ వలసగెడ్డ కాలనీకు చెందిన సొమరాకు చెందిన రెండునెలలు చిన్నారికి అనారోగ్యం చేయడంతో సీలేరు పీ హెచ్ సీ కు తీసుకెళ్లారు. అయితే అక్కడ వైద్యాధికారి లేరని,ఇక్కడ చిన్నపిల్లల వైద్యనిపుణులు లేరని తల్లిదండ్రులను నవజాతి శిశువును పంపించేసారు. దీంతో చిన్నారిని ఏం చేయాలో తెలియక ఇంటికి తీసుకు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి పదకొండు గంటలు సమయంలో మరలా చిన్నారికి అస్వస్థత చేకూరడంతో సీలేరు పీహెచ్‌సీకు తీసుకెళ్లారు. ఆ సమయానికి చిన్నారి పరిస్థితి విషమంగా ఉండటంతో అంబులెన్స్‌లో చింతూరు తీసుకెళు తుండగా,మార్గమధ్యలో చిన్నారి మరణించింది. సీలేరు పీహెచ్‌సీ వైద్యసిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తమ చిన్నారి మరణించిందని చిన్నారి తండ్రి సొన్నూ ఆరోపించారు. దీనిపై సీలేరు పీ ,హెచ్ సీ, వైద్యాధికరి వివరణ కోరగా ఆదివారం మాకు సెలవుదినం కావడంతో ఆన్‌కాల్‌లో వైద్యసేవలందించామని, వైద్యసిబ్బంది నిర్లక్ష్యంమేమి లేదని అన్నారు.

## నూతన ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసిన పాత్రికేయులు.



**అనంతగిరి, పెన్ పవర్, అక్టోబర్ 7 :** అనంతగిరి పోలీస్ స్టేషన్లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన డి, శ్రీనివాసరావును సోమవారం స్థానిక పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి ముందుగా పుష్ప గుఛరే అందించి శాలువాతో సన్మానించారు ఈ సందరరేగా ఎస్సై శ్రీనివాసరావు కు అభినందనలు తెలిపారు. మండల ప్రజలు, పాత్రికేయులు యువజన సంఘాలు, ప్రజా ప్రతినిధులు శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులతో సహకరించాలని ఎస్సై పాత్రికేయులకు కోరారు.

# లలితా త్రిపుర సుందరిగా జగన్మాత







**నేటి చండీ హెూమంలో పాల్గొన్న 95 సం.ల వ ృద్ధుడు**

**ఆధ్యాత్మిక చింతనలో భక్తులు, భక్తులతో కళ కళలాడిన పీఠం**

**పెందుర్తి, పెన్ పవర్, అక్టోబర్ 7 :** విశాఖ శ్రీ శారదా పీఠంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు కొనసాగుతున్నాయి. ఐదవ రోజు లలితా త్రిపుర సుందరి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు... పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు, ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారు లలితా త్రిపర సుందరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. దసరా శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న రాజ శ్యామలా సహిత చండీ యాగం విశేషంగా జరిగింది. సుదూర ప్రాంతం నుండి ప్రత్యేకంగా వచ్చి ఈ యాగంలో పాల్గొన్న 95 సంవత్సరాల వ ృద్ధుడు జగన్నాథరావు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విశాఖ శ్రీ శారదా పీఠంలో నిర్వహిస్తున్న చండీ యాగంలో పాల్గొనడం తనకు అనిర్వచనీయమైన అనుభూతి కలిగించిందని జగన్నాథరావు తెలిపారు.. విశాఖ శ్రీ శారదా పీఠం వారు నిర్వహిస్తున్న ఈ యాగాల వలన సమస్త మానవాళికి సుఖ సంతోషాలతో బాటు లోక కల్యాణం కలగగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. గత 70 సంవత్సరాలుగా రామకోటిని వ్రాస్తున్నానని, ఇప్పటి వరకు 24 సార్లు రామకోటి వ్రాసానని అన్నారు. పీఠాధిపతులు శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి, శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి ఆశీర్వాదం పొందడం తనకు మహా అద ృష్టమని జగన్నాథరావు తెలిపారు. సాయంత్రం నిర్వహించిన కుంకుమార్చనలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరవ రోజు శ్రీ మహాలక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనమివ్వనున్నారు.

# ఎంపీడీఓగా భాద్యతలు చేపట్టిన ఏవివి.కుమార్.



**అనంతగిరి, పెన్ పవర్, అక్టోబర్ 7 :** మండలంలోని నూతన మండల అభివ ృద్ధి అధికారి(ఎంపీడీఓ)గా ఏవివి కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు పనిచేసిన ఎంపీడీఓ నాగేశ్వరావు బదిలీ పై భీమిలి వెళ్ళేరు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ వివి కుమార్ మాట్లాడుతూ మండలాభివ ృద్ధి విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. అభివ ృద్ధి విషయంలో ప్రజాప్రతినిధులు మండల అన్ని శాఖల ప్రభుత్వాధికారుల సమాన్వయంతో క్షేత్ర స్థాయి సమస్యలను గుర్తించి పరిస్కారమునకు క ృషిచేస్తానని తెలిపారు అలాగే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండి వారి అభివ ృద్ధి,అభ్యునతి కై ప్రత్యేక ద ృష్టిసారిస్తాన్నారు. ముందుగా ఎంపీడీఓకు మండలపరిషత్ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో ఘన స్వాగతం పలికారు అలాగే వివిధ పార్టీనాయుకులు నూతన అధికారిని కలిసి అభినందనాలు తెలిపారు.


# రేషన్ డీలర్ కుటుంబానికి భరోసాగా సర్కిల్ 3 యూనియన్

**గాజువాక :పెన్ పవర్, అక్టోబర్ 07:** పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ దరి నివాసం ఉంటున్న వెలమర్తి కుమార్ డిపో నెంబర్ 348 డీలర్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం విధితమే . రేషన్ డిపో డీలర్ల కుటుంబాలకు భరోసాగా సర్కిల్ 3యూనియన్ అండగా ఉంటాదటానికి నిదర్శనముగా అసోసియేషన్ సభ్యులు వెలమర్తి కుమార్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి కుమార్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘన నివాళి అర్పించారు. సర్కిల్ 3 రేషన్ డీలర్ అసోసియేషన్ తరపు నుండి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేసరపు సతీష్, సెక్రెటరీ గంట్యాడ అప్పలరాజు, కోశాధికారి మణి బాబు, పొట్టి మూర్తి, గాజువాక డీలర్స్ పాల్గొన్నారు.



# అల్లూరి జిల్లా కేంద్రంగా పాడేరుకు బదులు నర్సీపట్నం?

- కూటమి ప్రభుత్వం ఈ నిర?యాన్ని వెనక్కి తీసుకోకుంటే ఉద్యమాలు చేపడతాం
- ముంచంగిపుట్టు మండల వైసిపి అధ్యక్షుడు పాంగి పద్మారావు.



**Reasons for proposal to create 30 Districts in Andhra Pradesh:**

Reason for creation of 30 Districts in Andhra Pradesh is for
i) Better and effective Administration
ii) Decentralized Economic Development and Generation
iii) Employment opportunities to Locals (within the districts in respective economic cluster)
iv) Development of concerned area by creation of 5 Economic Clusters (earlier proposed 6 later fixed to 5).

Economic Clusters:

| S.No | Economic Cluster | Nearest Mega City | Districts in spread in Economic Cluster |
|---|---|---|---|
| 1 | North Coastal Andhra | No nearest Mega City (Visakhapatnam itself is proposed to develop as a Mega City) | 1. Palasa District<br>2. Nagavali District with HQ at Srikakulam<br>3. Parvathipuram District<br>4. Vizianagaram District<br>5. Visakhapatnam District<br>6. Alluri Sitharama Raju District with HQ at Narsipatnam<br>7. Kakinada District<br>8. Dr. B.R. Ambedkar Konaseema District with HQ at Amalapuram<br>9. East Godavari District with HQ at Rajahmundry |
| 2 | Central Coastal Andhra | No nearest Mega City (Amaravati Region including Vijayawada, Guntur, Capital City itself is proposed to develop as a Mega City) | 10. West Godavari District with HQ at Bhimavaram<br>11. Eluru District<br>12. Nuzvid District<br>13. N.T.R Machilipatnam District<br>14. Krishna District with HQ at Vijayawada<br>15. Guntur District<br>16. Tenali District<br>17. Amararama District with HQ at Amaravathi Temple Town<br>18. Palnadu District with HQ at Narasaraopet<br>19. Markapuram District<br>20. Prakasam Ongole District |
| 3 | South Rayalaseema | Chennai | 21. Sri Potti Sriramulu Nellore District<br>22. Y.S.R Kadapa District<br>23. Tirupati District<br>24. a) Chittoor District (Chittoor Revenue Division Part) |
| 4 | West Rayalaseema | Bengaluru | b) Chittoor District (Kuppam Revenue Division Part)<br>25. Madanapalle District<br>26. Hindupur District<br>27. Anantapur District |
| 5 | North Rayalaseema | Hyderabad | 28. Adoni District<br>29. Kurnool District<br>30. Nandyal District |

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 07.** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా పాడేరు కు బదులుగా నర్సీపట్నం పేరును కూటమి ప్రభుత్వం ప్రతిపాదించడంపై గిరిజన మేధావులు ఉద్యమానికి సిద్ధం కావాలని వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు గిరిజన మేధావులను కోరారు. సోమవారం ఈ సందరరేగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి78 ఏళ్లు గడుస్తున్నప్పటికీ గిరిజన ప్రాంత అభివ ృద్ధికి నోచుకోని గిరి గ్రామాలు ఎన్నో ఉన్నాయని దీంట్లో ద ృష్టి పెట్టుకొని గత వైసిపి ప్రభుత్వం పాడేరు ను అల్లూరి జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. గిరిజన ఆదివాసి ప్రాంతమైన పాడేరు ముఖ్య కేంద్రంగా ఉండడంతో ఈ ప్రాంతమంతా అభివ ృద్ధి బాట పడుతుందని ఎంతో సంబరం పడ్డారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అయినా నేపథ్యంలో అల్లూరి జిల్లా కేంద్రాన్ని మారుస్తూ నర్సీపట్నం కేంద్రంగా ప్రభుత్వం ఆదేశాలు వెలువడటంతో గిరిజనులు ఆందోళన బాట చేపట్టడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అల్లూరి జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రల్లో పంచాయతీ కేంద్రల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా ముక్త కంఠంతో పోరాడి ఆందోళన బాట చేపట్టాలన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 30 జిల్లాలు చేయడానికి ప్రభుత్వం ద ృష్టి సారించి అల్లూరి జిల్లా కేంద్రాన్ని నర్సీపట్నంకు తరలించేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆపాలంటే గిరిజనులందరూ ఐక్యమత్తంగా ప్రభుత్వనికి నిరసన జ్వాలలు ఉవ్వెత్తున ఉద్యమంలో ప్రతి ఒక్క గిరిజనులు ముందుకు రావలనని కోరారు. ప్రభుత్వం రాష్ట్ర అభివ ృద్ధికి సంబంధించి ఇటీవల సర్కులేట్ చేసిన నోట్లో ప్రస్తావించటం వివాదానికి దారితీస్తుందన్నారు.

# ఏపీ ఎఫ్ డి సి అధికారులు కూలీల బాగోగులు పట్టించుకోవడం లేదు:-

**బోనంగి చిన్నయ్య పడాల్,**



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 7:-** పాడేరు, చింతపల్లి, ఆర్ వి నగర్ లలో రెండు దశాబ్దాలుగా కాఫీ తోటలో పనిచేస్తూ కూలి రేట్లు, కాఫీ పళ్ళ రేట్లు పోరాడి సాధించుకోవడం తప్ప యాజమాన్యం తమ బాగోగులు పట్టించుకోలేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఐదు డివిజన్ల పరిధిలో పాడేరు, చింతపల్లి, ఆర్ వి నగర్ లలో పనిచేస్తున్న కార్మికులు ప్లాంటేషన్ లేబర్ చింతపల్లిలో సమావేశమయ్యారు. 2002 నుంచి కార్మికుల పోరాటం ఫలితంగా కూలి రేట్లు కేజీ కాఫీ పళ్ళు రేట్లు పెంచుకోవడం జరిగిందన్నారు. ఆ రోజున్న, కేజీ పళ్ళు ధర కిలో రూపాయి 20 పైసలు కాగా, రోజు కూలి,63 రూపాయలు ఉండేదని, ప్రస్తుతం,కేజీ పళ్ళు,5రూ, రోజు కూలి 320 రూపాయలు ఇస్తున్నారని, లేబర్ కమిషనర్ వీడియో పాయింట్లు ద్వారా చెప్పారన్నారు. ప్రస్తుతం ఏపీ ఎఫ్ డి సి కాఫీ తోటల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. ఈ పరిస్థితిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడని వాపోయారు, ఫీల్డ్ ఆఫీసర్లు, రేంజర్లు, సూపర్వైజర్లు, మొత్తం కలిపి వంద మంది పైగా సిబ్బంది ఉండేవారని, ప్రస్తుతం ఐదుగురు రేంజర్లు, 18 మంది ప్లాంటేషన్ వర్కర్లతోనే అన్ని పనులు చేయిస్తున్నారని, అది తమకు భారంగా ఉందని, ప్లాంటేషన్ వర్కర్లు లబోదిబో మంటున్నారన్నారు, ఇచ్చే వేతనం 10 వేలు మాత్రమేనని, అది వాహనాలకు పెట్రోల్ వేసుకొని తిరగడానికి సరిపోతుందని, కుటుంబాలు ఎలా గడుస్తాయని యాజమాన్యాన్ని ప్రశ్నించారు, ప్లాంటేషన్ వర్కర్ కింద,తోటలు సంరక్షణ కోసం, ఒకరు లేక ఇద్దరినీ నియమించుకుంటే,వారికి రోజు కూలీ లెక్కనే ఇవ్వాల్సి ఉంటుందని, వారు తోటలు సంరక్షణకు రావడానికి వెనుకడుగు వేస్తున్నారని, తమకు రోజు కూలి గిట్టదని నిలదీస్తున్నారన్నారు. కాఫీ కార్మికులు ఉన్న క్వార్టర్లు అసలు మరమ్మతులే చేయలేదని, కార్మికులకు తోటలలో ప్రమాదం జరిగితే పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితులు సమస్యలు ఉన్నప్పటికీ కాఫీ ఏపీ ఎఫ్ డి సి యాజమాన్యం కనీసం స్పందించలేదన్నారు, ఇప్పటికైనా యాజమాన్యం స్పందించకపోతే సిఐటియు, ఏఐటీయూసీ, సహకారంతో సమ్మెకు సైతం వెనకాడబోమని హెచ్చరించారు, ఈనెల 15న అన్ని డివిజనల్ మేనేజర్లకు సమస్యలతో కూడిన సమ్మె నోటీసు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్, ఏఐటీయూసీ, జిల్లా కోకన్వీనర్,అమర్, కాఫీ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎల్ సుందర్రావు, పూర్వ జిల్లా కార్యదర్శి, సిపిఎం పార్టీ గాలికొండ ఎంపీటీసీ, అంపురంగి బుజ్జిబాబు, కాఫీ కార్మిక సంఘం జిల్లా ఇన్చార్జ్, గడుతూరి సత్యనారాయణ, ప్లాంటేషన్ వర్కర్స్, రాజారావు, దేవరాజ్, మోరి గిరి, బొబ్బిలి పాపారావు, ఆర్ముగం,రాజు, కాంతారావు, మూడు డివిజన్ లలో పనిచేస్తున్న కార్మికులు, ప్లాంటేషన్ వర్కర్లు హాజరయ్యారు.

# పీఎం జన్ మన్ తో పివిటీజీల సొంతింటి కల సాకారం

- కిటుముల సర్పంచ్ రమణమ్మ



**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 7 :-** ప్రధానమంత్రి జన్ మన్ పథకంతో పివిటిజీల సొంతింటి కల సాకారం అవుతుందని కిటుముల సర్పంచ్ గెమ్మెల రమణమ్మ అన్నారు. మండలంలోని కిటుముల పంచాయతీ పరిధిలోని అత్యంత మారుమూల గ్రామమైన పొలంబంద గ్రామంలో పివిటిజికి చెందిన పంచాయతీ వార్డు సభ్యుడు సుమన్ గ ృహ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ రమణమ్మ ఆదివారం శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించి నిర్మాణ పనులను ఆమె లాంచనంగా ప్రారంభించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ పివిటీజీ కులస్తులకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పీఎం జన్ మన్ పథకం ద్వారా గిరిజన ప్రాంతాల్లో అత్యంత వెనుకబడిన వర్గాలైన పివిటీజీ కులస్తులలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి స్థిర నివాసం కల్గి ఉండాలనే సత్సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రవేశ పెట్టిందన్నారు. మన్య ప్రాంతాల్లో పివిటీజీ కులస్తులు ఆర్థికంగా చాలా వెనుకబడి ఉండడం వల్ల గ ృహ నిర్మాణాలు పూర్తి స్థాయిలో జరగాలంటే గ ృహ నిర్మాణ శాఖ అధికారులు, పాడేరు ఐటిడిఏ ప్రోజెక్ట్ అబివ ృద్ధి అధికారి, అల్లూరి జిల్లా కలెక్టర్ ల సహకారం కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు వార్డు సభ్యులు మర్రి సుమన్, గడుతూరి రాధాక ృష?, వై యస్ ర్ సిపి రాష్ట్ర ట్రైకార్ మాజీ డైరెక్టర్ సుర్ల లోవరాజు, వైకాపా సీనియర్ నాయకులు వనుము పోతురాజు, సన్యాసిరావు, సుర్ల అప్పారావు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ అభవ ృద్ధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ వీరబాబు, చిట్టిబాబు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కలిసిన అనంతగిరి ఎంపీడీఓ



**అరకు లోయ పెన్ పవర్ 7 :** అరకులోయ నియోజకవర్గం మండల కేంద్రంలో ఎమ్మెల్యే మత్యలింగంకు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన అనంతగిరి మండల ప్రజా పరిషత్ అభివ ృద్ధి అధికారి కుమార్. అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే,రేగం మత్స్యలింగం నివాసగ ృహం సరబగూడ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం నూతనంగా పదవి బాధ్యతలు అనంతరం మర్యాదపూర్వకంగా కలిసిన అనంతగిరి మండలం నూతన (ఎంపిడిఓ)కుమార్. బాధ్యతగా ప్రజల సమస్యలపై గ్రామ అభివ ృద్ధి పై ప్రభుత్వం సలహా సూచనల మేరకు బాధ్యతగా తన విధులు నిర్వర్తిస్తానని ఆయన తెలిపారని సోమవారం ఒక పత్రిక ప్రకటన తెలిపారు.

